06ATP27_06ATP27.qxd 24-07-2024 PM 11:34 Page 1



## విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే



పురుషుల విభాగంలో విజేతగా నిలిచిన జట్టుతో ఆర్డీ, ఏటిఎల్ తదితరులు

**బత్తలపల్లి, జులై 24 ప్రభాతవార్త**

క్రీడలలో రాణింపు వున్న విద్యార్థికి విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ముఖ్యమేనని ఆర్డీటి రీజనల్ డైరెక్టర్ ప్రమీలా కుమారి, ఏటిఎల్ రుక్మాంగదలు అన్నారు. ఆర్డీటి స్టేడియంలో గత రెండు రోజులుగా ఆర్డీటి ఎఫ్‌విఎఫ్ స్కూల్ క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. ఆరు జట్లు పాల్గొంటున్న ఈ పోటీలలో బుధవారం బాలుర విభాగంలో బత్తలపల్లి



బాలికల విభాగంలో విజేతగా నిలిచిన జట్టుతో ఆర్డీ, ఏటిఎల్

జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రామాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల జట్ల మధ్య, బాలికల విభాగంలో విజేత స్కూల్, /జ్యోతి స్కూల్ జట్ల మధ్య క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ పోటీలలో రామాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీజ్యోతి హైస్కూల్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ పోటీలను ఆర్డీ ప్రమీలా కుమారి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ముఖ్యమేనన్నారు, క్రీడా పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరగాలని, ఓడిన జట్టు సభ్యులు కుంగిపోవద్దని, తిరిగి మరో మ్యాచ్‌లో వజయం సాధించేందుకు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి వుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆర్డీటి సంస్థ ఇటువంటి పోటీలను నిర్వహిస్తోం దన్నారు. విన్నర్, రన్నర్‌లకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంటుకు సహకారం అందించిన నడిమింటి షెక్షావళి. క్రీడాకారులకు దుస్తులు అందజేసిన పామాల రమేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో కోచ్ జయరాం, అప్పస్వామి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు జయంతి వేడుకలు

**ధర్మవరం రూరల్, జులై 24 ప్రభాతవార్త**



గ్రంథాలయ పితామహుడు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌లోని ప్రధాన గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, పాఠకులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ.. అయ్యంకి వెంకటరమణయ్య 1890 పశ్చిమ గోదావరి జిల్లా కందుకూరు గ్రామమును జన్మించారని, 1914లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైబ్రేరియన్ అసోషియేషన్ స్థాపించడం జరిగిందని గ్రంథాలయ పితామహునిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయసిబ్బంది శివమ్మ, రమణానాయక్, గంగాధర్, సత్యనారాయణ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపికి ప్రత్యేక నిధులు కేటాయింపులో హర్షం వ్యక్తం చేసిన ఎన్డీయే నాయకులు



మాట్లాడుతున్న బిజెపి నేతలు

**ధర్మవరం రూరల్, జులై 24 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు కేటాయింపు వెనుక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కృషి ఉందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే, ఓబిలేసు తెలియజేశారు. బుధవారం పట్టణంలో 28వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ.15000 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధుల కేటాయింపు, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కి నిధులు మంజూరు చేసినప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ఏపి సీఎం చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌కి వారు కృతజ్ఞతలు తెలిపారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు, ఏపి విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం ప్రకటించడాన్ని స్వాగతించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం రాష్ట్రం పారిశ్రామికంగా పరుగులు పెడుతుంది అన్నారు. ఏపిలోని వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడంతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. త్వరలో జరగబోయే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరు పాల్గొని ధర్మవరంలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసిన పార్టీని మరింత పటిష్టం చేయాలని వారు పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్, నబి రసూల్, సుబ్రహ్మణ్యం, కుళ్లాయప , నాగభూషణం, వద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గవిమఠం ఆవరణంలో మతిస్థిమితంలేని అనాథ యువకుడి మృతి

-అంత్యక్రియలు నిర్వహించిన ఆపద్బాంధవ ట్రస్టు, పోలీసులు, పంచాయతీ

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**



అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని గవిమఠం ఆవరణంలో బుధవారం మతిస్థిమితం సరిగ్గాలేని 18 సంవత్సరాలు వయసుగల అనాథ యువకుడు మృతి చెందాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా మృతదేహానికి అంత్యక్రియల నిర్వహణకై విషయాన్ని ఆపద్బాంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు, పోలీసులు, పంచాయతీ సిబ్బందితో కలిసి యువకుడి మృతదేహాన్ని వెలిగొండ రస్తాలోని హిందూ స్మశాన వాటికకు తరలించి సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. కాగా మృతి చెందిన యువకుడు బీహార్ రాష్ట్రం, శివన్ జిల్లా జామూ గ్రామానికి చెందిన బిజాయ్‌కుమార్‌గా స్థానికుల ద్వారా తెలిసింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నూర్‌బాషా, భీమేష్, అశోక్, రమేష్, నవీన్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయకుమార్, కానిస్టేబుళ్లు సోమశేఖర్, కులశేఖర్‌రెడ్డి, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో స్మశాన వాటిక నిర్వహణ కూడా గాడి తప్పింది..

- ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్



స్మశాన వాటికను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, జులై 24 ప్రభాతవార్త**

వైసీపీ హయాంలో పరిపాలన గాడి తప్పడమే కాకుండా.. స్మశాన వాటికల నిర్వహణ కూడా సరిగా చేయలేకపోయారని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇందుకు ధర్మవరం హిందూ స్మశాన వాటికనే నిదర్శనమన్నారు. బుధవారం ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను చూసి ఇంత అధ్వానంగా ఉందేంటని అడిగి తెలుసుకున్నారు. వర్షంవస్తే స్మశాన వాటికలోకి వస్తున్న వర్షం నీరు చేరుతుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. వెంటనే ఈ వర్షపు నీటిని లింక్ డ్రైనేజీ ద్వారా కనెక్ట్ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారులకు ఇచ్చిన బర్నింగ్ మిషన్‌పనులు అర్ధాంతరంగా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ..వైసీపీప్రభుత్వంలో బ్రతికున్న మనుషులకే ఎలాగో విలువ ఇవ్వలేదని, ఇక చనిపోతే కనీసం వారిని పూడ్చేందుకు కూడా సరైన వసతులు లేకుండా చేశారన్నారు. త్వలోనే ఈ స్మశాన వాటికలో సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో చెట్టునాటి పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ స్థలం చాలా తక్కువగాఉందని, అందుకే మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడి హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా కృషి చేస్తామన్నారు.

## ఆధార్ అప్డేట్ కోసం స్పెషల్ డ్రైవ్‌పెట్టారు

- ఆధార్ సెంటర్లు పనిచేస్తేగా ఆ పనులు జరిగేది

**అగళి, జులై 24 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఆధార్ అప్‌డేట్ కోసం ఆధార్‌కేంద్రాల్లో అప్‌డేట్ కోసం అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు కానీ, అగళి, నర్సాంబూది సచివాలయాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలు మూడు నెలలుగా మొరాయిస్తున్న పట్టించుకునే వారే లేరు. సాంకేతిక సమస్యల వల్ల ఆధార్ అప్‌డేట్ జరగడం లేదు. ఆధార్‌కార్డు తీసుకుని ఐదేళ్లు దాటిన చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ చేయాల్సి ఉంది. దీంతోపాటు పేర్లలో తప్పులు దొర్లడం, సన్నాఫ్ తప్పుగా ఉండడం, పేర్లు వేరే విధంగా ఆధార్‌కార్డులో నమోదు కావడం లాంటివి సరిచేసుకోవడానికి ఆధార్‌కేంద్రాలు పని చేస్తాయి. వీటన్నింటికీ భిన్నంగా అగళి మండలంలో ఉన్న ఆధార్ కేంద్రాలకు కొత్త వర్షన్ రావాలని అందుకోసం వెయిట్ చేస్తున్నామని, ఈ విషయాన్ని రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తహశీల్దారు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆధార్‌కేంద్రాలు పని చేస్తున్నప్పుడు ఆధార్ అప్‌డేట్ చేసుకున్నవారు పేర్లు, డేటాఫ్ బర్త్, సన్నాఫ్ తప్పులు దొర్లి ఉంటే వాటిని సరిచేసుకోవడం కోసం అగళి ఆధార్‌కేంద్రానికి వెళ్తే, అవి అప్‌డేట్‌కాలేదని, లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. పదుల సార్లు ఆధార్‌కేంద్రాలకు వెళ్లినా తమ పనులు కావడం లేదని, సిస్టం మొరాయిస్తోందని, సక్రమంగా పని చేస్తున్నప్పుడు కూడా అప్‌డేట్ చేసిన ఆధార్‌కార్డులు తిరిగి తప్పులే వస్తున్నాయని, అక్కడ ఆధార్ కేంద్రాలకు వెళ్లిన వారు చెబుతున్నారు. ఆధార్ అప్‌డేట్ కోసం కర్ణాటక రాష్ట్రం, శిర, బరుగూరు, మధుగిరి, తుమకూరు, వట్టేబెట్ట, లాంటి ప్రదేశాలకు వెళ్లి తల్లిదండ్రులు తమ విద్యార్థులు ఆధార్ అప్‌డేట్ చేయించుకుంటున్నారు. ఇది ఎంతో వ్యయ ప్రయాసాలుకూర్చిన పని. ఇతర ప్రాంతాల్లో ఆధార్ అప్‌డేట్ సాఫీగా జరుగుతుంటే, అగళి, నర్సాంబూదిలో ఆధార్ అప్‌డేట్ ఎందుకు సక్రమంగా కావడం లేదని, ఆధార్ బాధితులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉ న్నతాధికారులు చొరవ తీసుకుని సాంకేతిక సమస్యను పరిష్కరించి ఆధార్ కేంద్రాలను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటే పేదలు ఆధార్ అప్‌డేట్ కోసం డబ్బును, ఇటు సమయాన్ని వెచ్చించకుండా సజావుగా జరగడానికి ఆస్కారం ఉంటుందని, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు.

## వీఆర్‌ఓను సంప్రదించి కౌలు రైతు కార్డులు పొందండి

- కౌలు రైతులతో ముఖాముఖిలో సూచించిన ఏవో జి.శుభకర్



కౌలు రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**



ఆమిద్యాల గ్రామ సచివాలయంవద్ద మొక్క నాటుతున్న ఏవో, సిబ్బంది

కౌలు రైతులు గ్రామ రెవిన్యూ అధికారులను సంప్రదించి కౌలు రైతు కార్డులు పొందాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని ఆమిద్యాల, మోపిడి రైతు సేవా కేంద్రాలను సందర్శించి స్థానిక కౌలు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ కౌలు రైతు కార్డులున్న వారు భవిష్యత్తులో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారన్నారు. పంట నమోదుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని నష్టపరిహారం లెక్కించే సమయంలో కౌలు రైతులను కూడా లెక్కించడానికి వీలుంటుందన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున ఇంకా చాలామంది రైతులు పంట పెట్టుకోలేదని వారికి ప్రత్యామ్నాయ విత్తనాలు అవసరమని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలు వచ్చిన వెంటనే రైతలందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితాంధ్ర పథకంలో భాగంగా ఆమిద్యాల, మోపిడి, రైతు సేవా కేంద్రాలవద్ద సిబ్బంది, రైతులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది మీనాక్షి, పరిమళ, చిక్కన్న, రాంమూర్తి, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవం ఖర్చులు, హైమాక్స్ లైట్ల ఏర్పాటులో భారీగా అవినీతి..!

- పంచాయతీ సాధారణ సమావేశంలో తెలుగుదేశం వార్డు సభ్యుల ఆరోపణ
- ఆయా అంశాలపై డీసెంట్ చెప్పి వాకౌట్ చేసిన 9 మంది వార్డు సభ్యులు
- సమగ్ర విచారణ చేసి బాధ్యులను సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ను కలుస్తామని వెల్లడి




పంచాయతీ సాధారణ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, పాలకపక్షాన్ని నిలదీస్తున్న వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

ఈ ఏడాది మార్చి 19న జరిగిన చంద్రమౌళీశ్వరస్వామి రథోత్సవానికి మేజర్ గ్రామ పంచాయతీ ద్వారా పూలహారాల సమర్పణకు పెట్టిన ఖర్చు, ప్రధాన కూడళ్లలో హైమాక్స్ లైట్ల ఏర్పాటులో భారీగా అక్రమాలు జరిగి ప్రజాధనం దోపిడి అయినట్లు స్పష్టమౌతోందని వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్‌చేసి సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని అధికార తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ సాధారణ సమావేశం జరుగగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అజెండాలోని 2023-24 సంవత్సరానికి సంబంధించి రథోత్సవం ఖర్చు 4,23,704 రూపాయలకు సంబంధించిన అంశం చర్చకురాగా అధికార టీడీపీ వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుండి ఊరేగింపుగా వెళ్లి రథానికి హారాలు సమర్పించినందుకు ఇంత మొత్తం ఎలా ఖర్చు అవుతుందని పూలు కాశ్మీర్ నుంచో లేదా హిమాలయాల నుంచో తెప్పించారా అంటూ పాలకపక్షాన్ని నిలదీశారు. ఇందులో భారీగా అక్రమాలు జరిగాయని ఈ అంశంపై తాము డీసెంట్ చెబుతున్నామన్నారు. జాతీయ రహదారిలోని రాయంపల్లి సర్కిల్‌లో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసినందుకు 3,41,650 రూపాయలు బిల్లు పెట్టడంపై వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. ఇక్కడ హైమాక్స్ లైట్ ఏర్పాటుకు ఎప్పుడు టెండర్ పిలిచారని సభ్యుల ఆమోదం లేకుండా ఎలా ఏర్పాటు చేస్తారని పెట్టిన బిల్లు కూడా సరైంది కాదన్నారు. పట్టణంలో ఇదివరకే ఏర్పాటు చేసిన 4 హైమాక్స్ లైట్లకు టెండర్లు, బిల్లుల వివరాలను తాను సమాచార హక్కు చట్టం ద్వారా అడిగితే ఒక్కో హైమాస్క్ లైట్ ఏర్పాటుకు 2.11 లక్షలకు టెండర్ ఖరారైందని చెప్పి ఇప్పుడు 3.5 లక్షలు బిల్లులెలా చెల్లిస్తారని ఇందులో ఎవరి వాటా ఎంతెంత ఉందని నిలదీసి డీసెంట్ తెలుపగా మిగిలిన టీడీపీ సభ్యులు స్వరం కలిపారు. అక్రమాలు జరిగినందున సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రథోత్సవం ఖర్చు, హైమాక్స్ లైట్ల బిల్లులపై డీసెంట్ తెలియజేస్తున్నామని టీడీపీ సభ్యులు తెలుపగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అభిప్రాయ సేకరణ చేయగా అధికార టీడీపీ వార్డు సభ్యులైన యం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, మీనుగ రవి, అచ్చుకట్ల ముష్కీన్‌సాబ్, కురుబ మాధవి, వడ్డే జానకి, బోయ పద్మావతిలకు విచారణ జరుపాలన్న తీర్మానానికి మద్దతునివ్వగా వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యులు ఓబులమ్మ, రేణుక, షహనాజ్, శర్మస్ పాలక పక్షానికి అనుకూలంగా ఓటు వేశారు. 8వ వార్డు పాతపేటలో డ్రైనేజీ శుభ్రం చేసినట్లు చేయని పనులకు బిల్లులు పెట్టారని వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. లత్తవరం రోడ్డులోని



సమావేశం అనంతరం నిరసన తెలుపుతున్న అధికార తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు

భగవాన్ క్లబ్‌వద్ద లేని సిస్టం ట్యాంకుకు మోటారు రిపేరీకై 9,050 రూపాయలు బిల్లు పెట్టడంపై నిలదీశారు. గుంతకల్లు ప్రధాన రోడ్డు నుండి గ్యాస్ గోదాము వరకు వేసిన రోడ్డుకు ఎందుకు టెండర్లు పిలవలేదని వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ నిలదీశారు.

### కలెక్టర్, డీపీఓను కలిసి విచారణ జరుపాలని కోరుతాం:

రథోత్సవంకు పంచాయతీ ద్వారా చేసిన ఖర్చులు, హైమాక్స్ లైట్ల టెండర్లలో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరుపాలని జిల్లా కలెక్టర్, డీపీఓను కలసి కోరుతామని అధికార టీడీపీ వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, మీనుగ రవి, అచ్చుకట్ల ముష్కీన్‌సాబ్, కురుబ మాధవి, వడ్డే జానకి, బోయ పద్మావతి తెలిపారు. పంచాయతీ సమావేశం నుండి వాకౌట్ చేసిన అనంతరం వారు సమావేశ గది బయట నిరసనకు తిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలని, సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.

## తెగిపడ్డ విద్యుత్ తీగలు లాగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

- డబ్బులడిగినట్లు వచ్చిన ఆరోపణలను ఖండించిన విద్యుత్ సిబ్బంది

వార్త ప్రభావం



విద్యుత్ తీగలు లాగడానికి అడ్డుగా ఉన్న చెట్లను కొట్టేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

పట్టణంలోని 8వ వార్డు ఎదురుబసవన్న గుడి ప్రాంతంలో తెగిపడిన విద్యుత్ తీగలకు విద్యుత్‌శాఖ సిబ్బంది బుధవారం యుద్ధప్రాతిపదిక మరమ్మతులు చేపట్టి కాలనీకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. 'వార్త'లో బుధవారం 'తెగిపడిన విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయమంటే డబ్బులడుగుతున్నారు..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో వారు స్పందించారు. ఉదయాన్నే ఆగమేఘాలపై కాలనీకు చేరుకున్న విద్యుత్‌శాఖ సిబ్బంది స్థానికులు కొందరి సహాయంతో తెగిపడిన 11కేవీ విద్యుత్ తీగలు లాగడానికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టేయించి తీగలు లాగి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కాగా విద్యుత్ తీగల మరమ్మతులకు విద్యుత్‌శాఖ సిబ్బంది డబ్బులడినట్లు స్థానికులు కొందరు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని చెట్లు కొట్టేయడానికి సహకరించాలని మాత్రమే కోరామని విద్యుత్ సిబ్బంది ఖండించారు.

## చేనేత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- చేనేత జౌళీశాఖ ఏడీ అప్పాజీను కోరిన టీడీపీ చేనేత విభాగం



చేనేత జౌళీశాఖ ఏడీ అప్పాజీను సత్కరిస్తున్న టీడీపీ చేనేత విభాగం నాయకులు

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం నాయకులు చేనేత జౌళీశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అప్పాజీను కోరారు. బుధవారం జిల్లా కేంద్రం అనంతపురంలో ఏడీ అప్పాజీను మర్యాదపూర్వకంగా కలిసి చేనేత నాయకులు ఆయన్ను షాలువాకప్పి సత్కరించి ఉరవకొండకు కొత్తగా మంజూరైన క్లస్టర్, పవర్‌లూమ్స్‌పై చేనేత రిజర్వు రకాలు ఉత్పత్తి తదితర అంశాలపై చర్చించారు. చేనేత క్లస్టర్ ద్వారా అర్హులైన కార్మికులకు ప్రయోజనం అందేలా చూడాలన్నారు. పవర్‌లూమ్స్‌పై చేనేత రిజర్వు రకాల ఉత్పత్తి కారణంగా చేనేత ఉత్పత్తులకు డిమాండ్ తగ్గి నష్టపోతున్నామని వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చేనేత విభాగం సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మల ప్రసాద్, బూత్ కన్వీనర్లు దోనపర్తి ప్రతాప్, పల్లా నరసింహులు, శంకర సుదర్శన్, నాగభూషణ, నిమ్మల ప్రసాద్, దేవి హరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావుల చొరవతో విద్యుత్ స్తంభం ఏర్పాటు

- ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం అభించిందని టీడీపీ నాయకులు

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**



నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభంవద్ద టీడీపీ నాయకులు

పట్టణంలోని 11వ వార్డులోని రాంబాబు ఇంటివద్దగల అనేక సంవత్సరాలుగా తుపుపట్టి శిధిలమై ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం స్థానంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు చొరవతో విద్యుత్‌శాఖ అధికారులు కొత్త సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేశారని స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇదివరకు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల సోదరులకు స్థానిక కాలనీ వాసులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, సీనియర్ నేత ప్యారం కేశవానంద, చేనేత విభాగం సీనియర్ నాయకులు శంకర సుదర్శన్, స్థానిక నాయకులు దాసరి రాంబాబు, హనుమంతరెడ్డి, రాఘవ, సద్దా నారాయణ, సద్దా రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ గదిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ధర్మవరం ఆర్డిఓ వెంకటశివరామిరెడ్డి



మాట్లాడుతున్న ఆర్డిఓవెంకట శివరామిరెడ్డి

**కనగానపల్లి, జులై 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో బుధవారం ధర్మవరం ఆర్డిఒ వెంకట శివరామిరెడ్డి తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూములకు సంబంధించి రికార్డు గదిని ఆయన తనిఖీ చేశారు. రికార్డ్స గదికి సీసీ కెమెరాలు అమర్చాలని అలాగే ఆఫీసుకు ఉన్న క ఇటికీలకు ఇనుప డోర్లుఉన్న కిటికీలను అమర్చాలని ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నివారించ వచ్చునని తహశీల్దారు రమాదేవి, డిప్యూటీ తహశీల్దారు జివి.ప్రసాద్‌కు సూచించారు. అలాగే భూమి సంబంధించిన కోర్టు కేసులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. అనంతరం విఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి కవిత, ఏఎస్‌ఓ రాజకుమారి, ఆర్‌ఐ సరళ, విఆర్‌ఓలు మారుతి ప్రసాద్, మధుసూధన్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, చెన్నకేశవులు, ముత్యాలు, తలారి రాజప్ప, శ్వేత, పెద్దన్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశం

**బెలుగుప్ప, జులై 24 ప్రభాతవార్త**

మండల పరిషత్‌కార్యాలయంలో 31-7-2024న సర్వ సభ్య సమావేశం ఉంటుందని ఎంపిడిఓ సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని అతను తెలిపారు.

09ATP27_09ATP27.qxd 24-07-2024 PM 11:34 Page 1






## బెంగళూరులో పీజిలో ఉన్న యువతిహత్య

బెంగళూరు,జూలై24,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు కోరమంగల ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి ఒక పేయింగ్ గెస్టు హౌసులో ఒన దుండగుడు జొరబడి యువతిని చాకుతో పొడిచి హత్యచేసి పరారయ్యాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోరమంగల వీఆర్ లేఔటులో ఒక పేయింగ్ గెస్టు హౌసులో ఉన్న బీహారుకు చెందిన కృతికుమారి(26) అనే యువతిపైన ఒక దుండగుడు దాడిచేసి కత్తితో పొడిచి పరారయ్యాడు.ఈ దృశ్యం అక్కడి సిసి టివిలో రికార్డు అయ్యింది.యువతి నగరంలోని ఒక ప్రవేట్ కంపెనీలో పని చేస్తుంది.ఈ యువతికి పరిచయం ఉన్న యువకుడే హత్యకు పాల్పడ్డాడని పోలీసులు అనుమానిస్తున్నారు.దుండుగుడి అరెస్టు చేసేందుకు మూడు పోలీసు బృందాలను నియమించామని బెంగళూరు అదనపు పోలీసుకమిషనర్( లా అండ్ఆర్డర్ ) రమణగుప్తా చెప్పారు.బీహార్ యువతి హత్య ఉదంతం ఈప్రాంతంలో కలకలం సృష్టించింది.దుండగుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## రాయచూరులో అధికవడ్డీ ఆశచూపి వందలకోట్ల రూపాయలతో ఉడాయించిన చిట్‌ఫండ్ కంపెనీ దుండుగుడు

రాయచూరు,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి

కళ్యాణ కర్ణాటకలో ఒక చిట్‌ఫండ్ కంపెనీ వందలకోట్ల రూపాయలను ఖాతా దారులనుంచి వసూలు చేసుకుని బోర్డుతిప్పేసిన ఉదంతం ఇది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయచూరు పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డులో కొద్ది కాలం కిందట హైదరాబాదుకు చెందిన మహమద్ హుసేన్ అనే వ్యక్తి మరో ఇద్దరు పార్టనర్స్‌తో కలసి దర్వేష్ ఇంటర్‌నేషనల్ గ్రూప్‌ఆఫ్‌కంపెనీస్ అనే పేరిట ఒక చిట్‌ఫండ్‌కంపెనీ నిరుడు నవంబర్‌లో ఒపెన్‌చేశాడు.ఈ కంపెనీలో లక్ష రూపాయలు డిపాజిట్‌చేసే ప్రతినెలా 12500వడ్డీ ఇస్తామని నమ్మబలికి ప్రచారం చేశాడు.దీంతో మధ్యతరగతి ప్రజలు ఇతరులు ఉద్యోగులు తమ ఇళ్ల స్థలాలు అమ్ముకుని వాహనాలు అమ్మివేసి ఈ కంపెనీలో లక్షలాది రూపాయలను డిపాజిట్ చేశారు.ఇలా వందలకొట్టి ప్రజలకు మొదట ఆరునెలల్లో ప్రతీనెలా తలా 12500 రూపాయల వడ్డీను జమచేసిన కంపెనీ నిర్వాహకులు ఇటీవల సుమారు 700వందల కోట్ల రూపాయల డిపాజిట్ల సొమ్ముతో పరారై బోర్డు తిప్పేశాడు. చిట్ కంపెనీ మోసంతో కంగుతిన్న ప్రజలు బుధవారం కంపెనీ కార్యాలయం పై దాడిచేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.సదరు చిట్‌ఫండ్ కంపెనీ భాగస్వాములు కూడా పత్తా లేకుండా పోయారు. ఈమేరకు రాయచూరు టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.దర్వేష్ కంపెనీ అక్రమాల గురించి రాయచూరు జిల్లా ఎస్పీ పుట్టమాదయ్య ఇవాళ విలేకరులతో మాట్లాడి దుండగుల అరెస్టు కోసం పోలీసు బృందాలను నియమిస్తునట్లు చెప్పారు.ఈకేసును సిఐడి దర్యాప్తునకు అప్పగిస్తునట్లు సర్కారు ఇవాళ విధానసభలో ప్రకటించింది.

## కరెంటు స్తంభంపై తీగల్లో చిక్కుకున్న పావురాన్ని కాపాడబోయి బాలుడు మృతి

మొళకాల్మూరు (చిత్రదుర్గజిల్లా),జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి

చిత్రదుర్గ జిల్లా మొళకాల్మూరు తాలూకా హనుమాపుర గ్రామంలో బుధవారం ఒక బాలుడు అక్కడి కరెంటు స్తంభంపైన తీగల్లో చిక్కుకున్న పావురాన్ని రక్షించేందుకు వెళ్లి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడె మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్ర (12)అనే బాలుడు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు.ఈ గ్రామంలో కొందరు యువకులు సరదాకోసం పావురాల పందేల కోసం పావురాలను పెంచుతున్నారు.ఇలా పెంచిన ఒక పావురం అక్కడి కరెంటు స్తంభంపైన తీగల్లో ఇరుక్కోవటంతో బాలుడు రక్షించేందుకు వెళ్లి మృత్యువాత పడ్డాడు.ఈమేరకు మొళకాల్మూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## భూమి తగాదాల్లో బాబాయిని కాల్చి చంపిన యువకుడు అరెస్టు

గుడిబండ (చిక్కబళ్లాపుర జిల్లా),జూలై24,ప్రభాతవార్త ప్రతినిధి

చిక్కబళ్లాపుర జిల్లా గుడిబండ తాలూకాలోని హంపసంద్ర గ్రామంలో భూమి తగాదాలకు సంబంధించి ఒక యువకుడు తన బాబాయిని పిస్తోల్ తో కాల్చి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హంప సంద్రకు చెందిన జమీర్ అహమద్ (60)ను అతడి అన్న కొడుకు బషీర్ అహమద్ కాల్చి చంపాడు.ఇతగాడు ఇటీవల దుబాయినుంచి తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు,ఇతడి కుటుంబానికి జమీర్ అహమద్ కుటుంబానికి ఒక జమీను విషయంలో గొడవ జరిగింది.ఇవాళ కూడా సదరు పొలం గురించి రెండు కుటుంబాల మధ్య తగాదా జరగటంతో ఆగ్రహంలో ఉన్న యువకుడు తన బాబాయిని పిస్తోల్‌తో కాల్చి హత్య చేశాడు. ఈసమాచారం తెలుసుకున్న గుడిబండ పోలీసులు గ్రామానికి వచ్చి యువకుడిని అదుపులోనికి తీసుకున్నారు.ఈమేరకు గుడిబండ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## దక్షిణకన్నడ జిల్లాలో రోడ్డు ప్రమాదంలో వికలాంగుడు మృతి

పుత్తూరు (దక్షిణకన్నడ జిల్లా),జూలై24, ప్రభాతవార్త ప్రతినిధి

దక్షిణ కన్నడ జిల్లా పుత్తూరు పట్టణంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వికలాంగుడు నడిపే స్కూటరును ఒక లారీ ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడె మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మిత్తూరుకు చెందిన వికలాంగుడు శివరామనాయ్క (50) మృతి చెందిన వ్యక్తి.ఇతడు తన ఇంటి నుంచి పనికి పోతుండగా ఎదురునుంచి వచ్చిన లారీ అదుపు తప్పి స్కూటరును ఢీకొంది.పోలీసులు లారీ డ్రయివరును అదుపులోనికి తీసుకుని విచారణ జరుపుతున్నారు.ఈమేరకు పుత్తూరు పోలీసు స్టేషన్‌లో కేసునమోదు అయ్యింది.

## ఉపముఖ్యమంత్రిని భేటీచేసిన సినీహీరో దర్శన్ భార్య - సాయం కోసం వేడికోలు

బెంగళూరు,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి

రేణుకాస్వామి హత్యకేసులో జైలుపాలైన భర్త దర్శన్‌ను రక్షించాలని అతడి ధర్మపత్ని విజయలక్ష్మి బుధవారం బెంగళూరులో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్‌ను భేటిచేసింది. తన భర్త ఒక యువకుడి హత్యకేసులో జైలుపాలయ్యాడని తెలియజేయగా దీనికి డికె.శివకుమార్ సమాధానం ఇస్తూ దర్శన్ పోలీసు కేసులో ఇరుక్కునిపోయాడు.అతడిని ఈసమయంలో తాను రక్షించేందుకు ప్రయత్నిస్తే సమాజానికి చెడ్డ సందేశం వెళుతుందని చెప్పారు.ఇదే కేసులో మహిళ అయ్యుఉంటే తప్పకుండా సాయం అందించేవాడిని అని చెప్పారు.తన కుమారుడి విద్యాభ్యాసం గురించి విజయలక్ష్మి ఉపముఖ్యమంత్రితో చర్చించగా కుమారుడి విద్యాభ్యాసానికి ఎలాంటి సమస్య రాకుండా సాయం అందిస్తామని చెప్పారు.ఈ నేల కానూను ను అందరూ గౌరవించాలని కోరారు.దర్శన్ కేసు గురించి చర్చించలేదని చెప్పారు.దర్శన్ కుమారుడిని నా స్కూల్లో చదివేందుకు అవకాశం కల్పిస్తానని డికె.శివకుమార్ చెప్పారు.విజయలక్ష్మితో పాటు దర్శన్ సోదరుడు తూగుదీప దినకర్, కన్నడ సిన్మా దర్శకుడు హీరో ప్రేమ్ దంపతులు కూడా పాల్గొన్నారు.

## విధానసభలో ముడా అక్రమాల గురించి చర్చకు పట్టుబడిన బిజెపి ధర్నా కొనసాగింపు

బెంగళూరు,జూలై24, ప్రభాతవార్త ప్రతినిధి



విధానసభలో సావధానతీర్మానం చర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షం.నిరాకరించిన స్పీకర్

మైసూరు ముడా అక్రమ నివేశనాల పంపిణి గురించి శాసనసభలో తక్షణం చర్చ జరపాలని ప్రతిపక్షం బిజెపి బుధవారం పట్టుబట్టి స్పీకర్ పోడియం వద్ద ధర్నా చేయటంతో స్పీకర్ ఖాదర్ ఈ తీర్మానాన్ని తక్షణం చర్చించేందుకు అనుమతించబోమని రూలింగ్ ఇచ్చారు.ఇవాళ ఉదయం సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ సభ్యుడు సునీల్‌కుమార్ ముడా అక్రమాల గురించి చర్చ జరపాలని డిమాండ్‌చేశారు. అయితే ఈ విషయం పాతదైనందువలన తక్షణ సమస్యగా సావధాన తీర్మానంపై మాట్లాడే వీలులేదని దీనికి తాను అనుమతించబోనని రూలింగ్ ఇచ్చారు.ఈమధ్యలో సిఎంసిద్దరామయ్య జోక్యం చేసుకుని ముడా అక్రమాల గురించి ఇప్పటికే సభలో రిప్లయ్ ఇచ్చాను.ఇపుడు మళ్లీ ఇదే అంశాన్ని సావధానతీర్మానంగా చర్చకుఅనుమతించాలని ప్రతిపక్షం బిజెపి డిమాండ్‌చేయటం సబబుగా లేదన్నారు.ఒకసారి ఈసభలో చర్చజరిగిన అంశం గురించి మళ్లీ సావధానతీర్మానం పేరిట ప్రవేశపెట్టడాన్ని స్పీకర్ అనుమతించకూడదని మనవి చేశారు.ఇదే సమస్యపై రోజంతా బిజెపి సభ్యులు సభలో ఆందోళన నిర్వహించారు.పలుసార్లు బిజెపి సభ్యులు ముఖ్యమంత్రి సిద్దరామయ్య రాజీనామా చేయాలని ప్లేకార్డులు సభలో ప్రదర్శించారు.ఇదిలా ఉంటే బిజెపి సభ్యుడు బి.వై విజయేంద్ర సభ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ముడా నివేశనాల అక్రమాల కేసులో 5వేల నివేశనాలు వేర్వేరు వారికి అక్రమంగా పంపిణి జరిగాయి.ఇది 5వేల కోట్ల రూపాయల అక్రమాల కేసు.దీని గురించి విధానసభలో సమగ్రంగా చర్చ జరిగే వరకు తాము పోరాడుతామని చెప్పారు.స్పీకర్ చర్చకు అనుమతించాలని కోరుతూ విధానసభలో అహోర్రాత్రి ధర్నా చేస్తామని ప్రకటించారు.

## కెఆర్ఎస్‌కు 27న సిఎం చేత గంగపూజలు

బెంగళూరు,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి




మండ్య జిల్లా శ్రీరంగపట్టణ తాలూకాలోని కెఆర్ఎస్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం పొందటానికి కేవలం 1.5అడుగులు బాకీ ఉండటంతో కర్ణాటక సర్కారు ఈ ఆనకట్టకు గంగ పూజలు జరిపేందుకు సిద్ధం అయ్యింది.ఈమేరకు బుధవారం బెంగళూరు సిఎం వర్గాలు తెలిపిన వివరాల మేరకు ఈనెల 27న సిఎం సిద్దరామయ్య కెఆర్ఎస్ ఆనకట్టమీద గంగపూజలు చేసి నదికి వాయనం సమర్పిస్తారు. అక్కడున్న కావేరి మాత కు పూజలు నిర్వహిస్తారు.బుధవారం నాటికి కావేరి బేసిన్లో వానల జోరు తగ్గింది. కెఆర్ఎస్ ఆనకట్టకు 31వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది.డ్యాం ఇవాళ నీటిమట్టం 122.50అడుగులుగా ఉంది.ఈ ఆనకట్ట గరిష్ఠ నీటి మట్టం 124 అడుగులు. ఆనకట్ట సురక్షణకోసం పైనుంచి డ్యాంకు వస్తున్న వరదనీటిని నదీ బేసిన్‌కు విడుదల చేస్తునట్లు డ్యాం ఇంజనీర్లు చెప్పారు.

## అప్పులు బాధ తాళలేకమండ్య రైతు ఆత్మహత్య

మండ్య,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి

మండ్య జిల్లా మండ్యతాలూకా తంగళకెరె గ్రామంలో బుధవారం ఒక రైతు అప్పుల బాధ తాళలేక విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తంగళకెరెకు చెందిన చంద్రశేఖర్ (45) అనే రైతు పంటలు ఎండిపోతున్నాయని లక్షల రూపాయల అప్పుచేసి తన పొలంలో బోరుబావి వేయించాడు.అయితే సదరు పొలంలో బోరుబావిలో అనుకున్నంతగా నీరు పడకపోవటంతో రైతు దిగాలు చెందాడు.ఈమధ్యలో బోరుబావికోసం చేసిన అప్పులు పెరిగిపోవటంతో వాటిని తీర్చే దారిలేక రైతు సతమతం అయ్యాడు.అప్పుల బాధ తాళలేక ఇవాళ తన ఇంట్లో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.తంగళకెరెలో ఆత్మహత్య చేసుకున్న రైతు ఇంటికి రెవెన్యూ అధికారులు హాజరై పరిశీలించారు.ఈమేరకు మండ్య గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## మదరసాకు నిత్యావసరవస్తువులు వితరణ

గుంతకల్లు, జూలై 24 ప్రభాతవార్త



సబ్‌రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని భాగ్యనగర్ లో ఓ మదరసాకు సబ్‌రిజిస్ట్రార్ షామీర్‌బాష బుధవారం వంద కిలోల కందిపప్పు, 50 లీటర్ల వంటనూనెను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను రెడ్‌డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌డ్రాప్ ఫౌండర్ రహిమాన్, అధ్యక్షులు గులాంఅహమ్మద్, ప్రధాన కార్యదర్శి షఫి, సభ్యులు జాకీర్‌హుసేన్, అక్తర్‌హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ రంగాను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

గుంతకల్లు, జూలై 24 ప్రభాతవార్త



రాయల్ రంగాను అభినందిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

పలు సేవా కార్యక్రమాలు చేస్తూ గుర్తింపు పొందిన పట్టణానికి చెందిన రాయల్ రంగాను సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కాపు, బలిజ, తెలగ సౌత్ ఇండియా జెఎసి కన్వీనర్ దాసరి రాము నేతృత్వంలో మంగళవారం గుంటూరులో సన్మానించారు. నియోజకవర్గంలో కూటమి గెలుపుకు ఆయన కృషి చేశారు. ఆయన సేవా కార్యక్రమాలను తెలుసుకున్న మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

## హుండీ ద్వారా రూ.2.81 లక్షల ఆదాయం

అమరాపురం, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని హేమావతి హేంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం దేవాదాయశాఖ ఇఒ బి.నరసింహరాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి పి.పాండురంగారెడ్డి పాల్గొన్నారు. హుండీ లెక్కింపు ద్వారా 2,81,510 రూపాయల నగదుతో పాటు 11 గ్రాముల 400 మిల్లీల బంగారం వచ్చినట్లు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

## మోడీ, బాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తూ బుధవారం ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద ప్రధాని నరేంద్రమోడి, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తన హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అమరావతి పునర్‌నిర్మాణానికి 15 వేల కోట్లు కేటాయించడం హర్షనీయమమన్నారు. ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని పూర్తి స్థాయిలో కేంద్రమే పూర్తి చేయిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. బుందేల్ ఖండ్ తరహాలో వెనుకబడిన రాయలసీమతో పాటు 8 జిల్లాలకు నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ బద్రివలి, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, జిల్లా నాయకులు ఎంకె చౌదరి, దిల్‌కా శీనా, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ సూర్యచంద్రుడు, రామకృష్ణ, పులికొండ, బోర్‌వెల్ నాగరాజు, వాసు, జక్కా వీరన్న, రియాజ్, రామకృష్ణ, రవితేజ రవి, వేణుగోపాల్, కో ఆప్షన్ సభ్యురాలు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

విడపనకల్లు, జూలై 24 ప్రభాతవార్త



నీటి తొట్లను పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

మండలంలోని పెద్దకొట్టాల పల్లి గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్, జయకుమార్‌నాయక్, సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.జయకుమార్‌నాయక్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలను ప్రజలకు వివరించారు. ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తదితరులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది నేటి నుండి ప్రతి రోజు ఫీవర్ సర్వే గ్రామంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి అవగాహన కల్పించాలని కోరారు. గ్రామంలో మురుగుకాలువల్లో పూడికతీత పనులను గ్రామ పంచాయతీ అధికారులు సత్వరమే నిర్వహించాలని ప్రజలు రోగాల బారినపడకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కుత్బుద్దీన్, ఎంపిహెచ్ఇఒ తిరుపాల్‌నాయక్, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎన్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయండి

- పంచాయతీ కార్యదర్శిను కోరిన 14వ వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్

పట్టణంలోని శివారు కాలనీ లక్ష్మీనరసింహా కాలనీలో వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని మేజర్ గ్రామ పంచాయతీ 14వ వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్ కోరారు. బుధవారం ఆయన స్థానికుడైన జిలాన్‌తో కలిసి స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. కాలనీలోని పీర్ వలీసాబ్ ఇంటివద్ద నుండి పాఠశాల పక్కన వెళ్లే మార్గంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు. బేల్దార్ గఫూర్, కోనప్ప, ఆర్టీసీ డ్రైవర్ మల్లికార్జున, డ్రైవర్స్ కాలనీలో డ్రైవర్ ఓబులేసు ఇంటి కూడళ్లలో బోర్‌వెల్ సిస్టం ట్యాంకులు ఏరా ్పటు చేయాలని కోరారు. లక్ష్మీనరసింహ కాలనీలోని గుంతలు పడిన మట్టిరోడ్డుకు గరుసుమట్టి వేయించాలని విన్నవించారు.

## విద్యుత్ సమస్యలపై సర్పంచుల ఆగ్రహం

గోరంట్ల జులై 24 ప్రభాతవార్త

మండలపరిధిలోని పలువురు సర్పంచులు విద్యుత్ సమస్యల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో గోరంట్ల ఎంపిపి ప్రమీల మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జడ్పిటిసి పాలే జయరాం నాయక్ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా ఎంపిడివో ప్రవీణ్‌కుమార్,తహసిల్దార్ అక్బర్ భాషా,ఈ ఓఆర్డీ సుధాకర్ పాలనాధికారి సూర్యనారాయణ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొలుత సభ్యులు నరసాపురం ఎంపిడివో వెంకటరమణరావు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి తదనంతరం సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో జడ్పిటిసి పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులను మండల సర్వసభ్య సమావేశాలకు సరైన సమయంలో సమాచారం ఇవ్వలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు.దీంతో స్పందించిన ఎంపిడివో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రజాప్రతినిధిని గౌరవిస్తానని,ప్రజాప్రతినిధులకు సమాచారం ప్రతి సమావేశానికి సమాచారం ఇస్తున్నానని తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచులు విద్యుత్ అధికారులుకు ఎన్ని సార్లు విన్నవించిన పరిష్కారం చూపలేదని తీవ్రంగా మండిపడ్డారు.సంబంధిత అధికారి సమావేశంలో మాట్లాడుతూ మీ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబరు కి కాల్ చేసి సమస్యలను రిజిష్టర్ చేయాలంటూ చెప్పడంతో సర్పంచులు తీవ్రంగా వ్యతిరేఖించారు.సమస్యలను మీ దృష్టికి తీసుకునివస్తే టోల్ ఫ్రీకి కాల్ చేయండి అంటూ చెప్పడం హాస్యాస్పదమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వులు శాఖల అధికారులు,సర్పంచులు,ఎంపిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్యలపై మాట్లాడుతున్న సర్పంచులు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే

గుంతకల్లు, జూలై 24 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ బుధవారం విజయవాడలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనకు అవకాశం కల్పించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు కేశప్ప, టిడిపి నాయకులు రవిశంకర్‌గౌడ్, మాజీ ఎంపిపి వీరభద్రయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్, వున్నారు.

## జాషువా, కాటన్‌లకు ఘన నివాళులు

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రముఖ కవి గుర్రం జాషువా, దవళేశ్వరం బ్రిడ్జి నిర్మాత ఆర్థర్‌కాటన్‌లకు బుధవారం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. జాషువా జయంతి, కాటన్ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, కుల్లాయిబాబు, నారాయణరెడ్డి, వెంకటేష్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో రైల్వే ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కార్మిక నాయకులు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో రైల్వే ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మజ్దూర్ యూనియన్ చైర్మన్ నరసింహ, ఎడిఎస్ నారాయణ, కార్యదర్శి రామాంజినేయులు విమర్శించారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం 8వ వేతన సంఘం ఏర్పాటు చేయడం, ఇన్‌కంట్యాక్స్ స్లాబ్ పెంపు, ఒపిఎస్ పెన్షన్ విధానంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. భవిష్యత్తులో డిమాండ్ల పరిష్కారానికి ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు పింగళి వెంకయ్యకు ఘననివాళి

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త



పింగళి వెంకయ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో గ్రంథాలయాలకు పింగళి వెంకటరమణయ్య పితామహుడు లాంటి వాడని వక్తలు పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి రామాంజినేయులు ఆధ్వర్యంలో బుధవారం ఆయన 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ పితామహుని జయంతి వేడుకలు

అమరాపురం, జూలై 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయిన వెంకటరమణయ్య జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారి సి.ఇబ్రహీం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకులతో పాటు చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ సమాజానికి ఆయన చేసిన సవలను ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సి.నాగరాజు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఫోటోలను అందించిన టిడిపి నాయకులు.



ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను అందిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల జులై 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ,చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ,హిందుపురం పార్లమెంట్ సభ్యుడు బికె పార్థసారది ఆదేశాల మేరకు గోరంట్లమండల కేంద్రంలోని వ్యవసాయకార్యాలయానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫోటోలను తెలుగుదేశంపార్టీనాయకులు అందజేశారు.ఈకార్యక్రమంలో బెల్లాలచెరువు చంద్ర( టిడిపి రాష్ట్రవాల్మికి సాధికారత సమితి స్టేట్ మెంబర్) మలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి,మామిడికాయల హరి, పాల్గొన్నారు.

## నిండుకుండల తుంగభద్ర డ్యాం...

డ్యాంలోకి భారీ వచ్చి చేరుతున్న వరధనీరు...

10గేట్లు ఎత్తి నదిలోకి వధిన అధికారులు...

నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు...

రాయదుర్గం, జూలై 24 ప్రభాతవార్త:

ఆంధ్ర, కర్ణాటక జీవనాడి తుంగభద్ర డ్యాంకు వరద పోటెత్తింది. దీంతో డ్యాం నిండి నిండు కుండలా తయారైంది. ఇన్‌ఫ్లో ఎక్కువ కావడంతో అధికారులు మూడు గేట్లు ఎత్తి నీటిని నది పరివాహకం వదిలారు. నది పరివాహక గ్రామాల ప్రజలను తుంగభద్ర డ్యాం అధికారులు అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. 9వే క్యూసెక్కుల నుండి 20,500క్యూసెక్కుల వరద నీటిని డ్యాం అధికారులు 10గేట్లు ద్వారా ఒక నిలువుఎత్తు మేర గేట్లను ఎత్తి నదివైపుకు వదిలేశారు. దీంతో నది పరివాహక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ప్రస్తుతం డ్యాంలో 1631.28అడుగుల నీరు ఉన్నట్లు తెలిపారు. మొత్తం అవుట్‌ఫ్లో 18,686క్యూసెక్కుల నీటిని వదిలినట్లు అధికారులు తెలిపారు.

